నమస్తే తెలంగాణ
నిర్మల్
5 | నిజామాబాద్, ఆదివారం 10 మార్చి 2024 | NIRMAL

మాజీ మంత్రికి పరామర్శ

మాజీ మంత్రిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

నిర్మల్ అర్బన్, మార్చి 9 : మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సోదరుడు హన్మంత్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, సునీల్‌రెడ్డిలు ఇంద్రకరణ్‌రెడ్డి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకుని తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, వెంకట్‌రాంరెడ్డి, రాము, రాజేందర్, శ్రీధర్, జీవన్‌రెడ్డి, రాంచందర్, సలీం, అన్వర్ పాల్గొన్నారు.

నందీశ్వరుడికి పూజలు

పూజలు చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

జైనథ్(బేల), మార్చి 9 : బేల మండలంలోని బాది గ్రామంలో నందీశ్వరుడిని శనివారం మాజీ మంత్రి జోగు రామన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ యేడాది వర్షాలు సకాలంలో కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంభీర్ ఠాక్రే, అడానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ సతీశ్‌పవార్, సీనియర్ నాయకులు మిట్టు ప్రహ్లాద్, యాసం నర్సింగ్, దేవన్న ఒల్లాస్వర్, వైస్ ఎంపీపీ సుదర్శన్, నాయకులు సుదర్శన్, దయాకర్, జైపాల్ రెడ్డి, అశోక్, పోచారెడ్డి, ఆశన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు రవికుమార్

బీజేపీని ఓడించండి..

- మోదీ పర్యటనతో జిల్లాకు ఒరిగింది శూన్యం
- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు రవికుమార్

ఎదులాపురం, మార్చి 9 : ఈ నెల 4వ తేదీ ఆదిలాబాద్‌లో మోదీ పర్యటించారని, జిల్లాకు ఒరిగింది ఏమిలేదని, రానున్న లోక్ సభ ఎన్నికలో బీజేపీని ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ అన్నారు. శనివారం సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో సీసీఐని తెరిపిస్తామని, ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్‌కు రైల్వేలైన్, గిరిజన యూనివర్శిటీ, జిల్లా కేంద్రంలో విమానాశ్రయం, టెక్స్‌టైల్‌పార్క్‌ను ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చి గెలిచిన బీజేపీ ఎంపీ బాపురావు అనంతరం ప్రజలను మరిచారన్నారు. మోదీ పర్యటన సందర్భంగా జిల్లావాసులు కోటి ఆశలు పెట్టుకున్నారని, ప్రజలకు మాత్రం మోదీ మొండిచేయి చూపించారన్నారు. ఎంపీ ఎన్నికల సందర్భంగా మళ్లీ ప్రజలను మోసగించడానికి వస్తున్నారని, బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంకా రాఘవులు, అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, మంజుల ఉన్నారు.

కమలంలో టికెట్ల పంచాయితీ

- టికెట్ రాకుంటే తనదారి తాను చూసుకుంటానన్న 'సోయం'
- పైరవీల్లో పలువురు నేతలు.. ఢిల్లీ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు



మొదటి జాబితాలో సిట్టింగ్ ఎంపీ బాపురావుకు నో చాన్స్

ఆదిలాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ ఎంపీ స్థానం బీజేపీలో పంచాయతీకి దారితీసింది. ఇప్పటికే వర్గపోరుతో సతమతమవుతున్న కమలం పార్టీ నేతలు.. టికెట్ కేటాయింపు విషయం తలనొప్పిగా మారింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ 195 మందితో మొదటి జాబితాను ప్రకటించింది. ఇందులో రాష్ట్రంలో తొమ్మిది పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. ఇందులో ముగ్గురు సిట్టింగ్‌లకు చోటు దక్కింది. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు సోయం బాపురావు నిరాశే మిగిలింది. దీంతో తన ప్రయత్నాలను ముమ్మరం చేశాడు. ఈ నెల 4న ఆదిలాబాద్‌లో జరిగిన ప్రధాని మోదీ పర్యటనలో పాల్గొన్న ఎంపీ మరుసటి రోజు ఢిల్లీకి వెళ్లి బీజేపీ అగ్రనేత బీఎల్ సంతోష్‌ను కలిశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ టికెట్ మరోసారి తనకే ఇవ్వాలని కోరాడు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ కూ డా రాష్ట్ర నాయకులను కలిసి టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నాడు. వీరితో పాటు మరో ఇద్దరు నాయకులు కూడా తమ ప్రయత్నాలను తీవ్రం చేశారు.

టికెట్‌పై పలువురి ఆశలు

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నలుగురు బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తమ గెలుపు సులువు అవుతుందని భావించిన పలువురు నేతలు పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. టికెట్ కోసం 42 మంది దరఖాస్తు చేసుకున్నారు. అధిష్టానం నలుగురిపై మాత్రమే ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. టికెట్ దక్కించుకునే ప్రయత్నంలో నాయకులు ఢిల్లీ, హైదరాబాద్‌లో పైరవీలు చేస్తుండగా.. కొందరు నాయకులు జిల్లాలోని ఎమ్మెల్యేల సహకారంతో టికెట్ దక్కించుకునేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తాను కృషి చేశానని, అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు ఎమ్మెల్యే సీట్లు సాధించడంలో తన పాత్ర కీలకమని ఎంపీ సోయం అధిష్టానానికి సూచించారు. తనకు టికెట్ రాకపోతే తనదారి తాను చూసుకుంటానని హెచ్చరించారు. బీజేపీ అధిష్టానం సిట్టింగ్ ఎంపీగా ఉన్న సోయం బాపురావుకు టికెట్ ఇవ్వాలంటూ ఆదివాసులు కోరుతున్నారు. మూడు రోజుల క్రితం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ రాయిసెంటర్ సార్ మేడిల సమావేశం నిర్వహించి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్‌శంకర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కలిసి సోయం బాపురావుకు టికెట్ రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆదివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీలో వర్గపోరు తీవ్రంగా ఉండడం పలువురు టికెట్‌లు ఆశిస్తుండడంతో బీజేపీ అభ్యర్థులకు భారీగా ఓట్లు గండి పడనున్నాయి.

లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

వడ్డాడికి రోడ్డు, బ్రిడ్జి నిర్మిస్తాం..

తాంసి, మార్చి 9 : వడ్డాడి గ్రామానికి రోడ్డు, బ్రిడ్జి నిర్మిస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం గ్రామంలో వెలిసిన లింబాద్రి లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, ప్రీతంరెడ్డి, జడ్పీటీసీ సుధాకర్, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ, ఎంపీటీసీ అశోక్, మాజీ సర్పంచ్‌లు అండె అశోక్, సౌందర్య, బీఆర్ఎస్ నాయకులు కీర్తి అరుణ్ కుమార్, వెంకట రమణ, అభిరాం రెడ్డి, కారం దేవీదాస్, లక్ష్మీపతి, దేవేందర్, డీలర్ల సంఘం అధ్యక్షుడు భూమన్న పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తులను పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

కుష్ఠుపై సర్వే

రేపటి నుంచి వ్యాధిగ్రస్తుల గుర్తింపు

- 1,006 మందితో బృందాలు ఏర్పాటు
- ఇప్పటివరకు 61 మంది గుర్తింపు

ఎదులాపురం, మార్చి 9 : ఆదిలాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కుష్ఠు వ్యాధి నివారణపై చర్యలు చేపట్టింది. సోమవారం నుంచి ఈనెల 24వ తేదీ వరకు ఆశ కార్యకర్తలతో ఇంటింటి సర్వే నిర్వహించాలని ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా శరీరంపై రాగి రంగు గలిగి మొద్దుబారిన మచ్చలు ఉన్నవారిని పీహెచ్‌సీ, రిమ్స్‌కు తరలించి పరీక్షలు చేయిస్తారు. ఎవరికైనా నిర్ధారణ అయితే వ్యాధి ముదురకుండా, ఒకరి నుంచి మరొకరికి సోకకుండా చర్యలు చేపడుతారు. జాతీయ కుష్ఠు నిర్మూలనలో భాగంగా కార్యక్రమాన్ని చేపడుతుండగా.. పర్యవేక్షణ కోసం సూపర్‌వైజర్లను నియమించారు. తాజాగా ఇందుకోసం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో వైద్యులు, సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. కాగా.. ఇప్పటివరకు ఆదిలాబాద్ జిల్లాలో 61 మందిని గుర్తించారు.

సంవత్సరం	గుర్తించిన వ్యాధిగ్రస్తులు
2017-18	122
2018-19	85
2019-20	84
2020-21	41
2021-22	58
2022-23	62
2024 ఇప్పటి వరకు	61

8.27 లక్షల జనాభా

ఆదిలాబాద్ జిల్లాలో 8.27 లక్షల జనాభా, 1.68 లక్షల నివాసాలకు 22 పీహెచ్‌సీలు, ఐదు యూపీహెచ్‌సీలు ఉన్నాయి. ఇందుకు వైద్యశాఖ 1,006 మందితో బృందాలను నియమించారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 917, పట్టణ ప్రాంతాల్లో 89 బృందాలు సర్వే చేపట్టనున్నాయి. పర్యవేక్షించేందుకు 200 మంది సూపర్‌వైజర్లను నియమించారు. రోజు ఉదయం 6 గంటల నుంచి 9.30 గంటల వరకు సర్వే నిర్వహిస్తారు. ఈ వ్యాధి ముదిరితే అంగవైకల్యానికి దారితీస్తుందని, వ్యాధిగ్రస్తులపై వివక్షత చూపవద్దని, సానుభూతితో మెలగాలన్నారు.

లింగంగుట్ట శివాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

లింగంగుట్ట శివాలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

బాసర, మార్చి 9 : బాసర మండలంలోని కిర్గుల్(బి) గ్రామంలో గల పురాతన దేవాలయం లింగంగుట్ట శివాలయాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి దర్శించుకున్నారు. అభిషేక పూజలు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పిట్టబొంగురం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

మెరుగైన వైద్యం అందించాలి..

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఇంద్రవెల్లి, మార్చి 9 : ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులతో పాటు సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం పిట్టబొంగురం పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యుడు సరిగా విధులకు రావడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లి శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

అభివృద్ధికి కృషి

ముథోల్, మార్చి 9 : అన్ని వర్గాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం పేదలకు చాలా ఉపయోగపడుతున్నారు. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, ఆర్ఐ నారాయణ, ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, ఎంపీటీసీ దేవోజీ భూమేశ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రాజిరెడ్డి

ఆంట్రో ప్రెస్యూర్‌షిప్‌పై అవగాహన

బాసర, మార్చి 9 : బాసర ట్రిపుల్‌ఐటీలో శనివారం ఆంట్రో ప్రెస్యూర్‌షిప్ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశ్‌పాండే కంపెనీ సీఈవో, కాకతీయ సౌండ్ బాక్స్ వ్యవస్థాపకుడు రాజిరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వైభవంగా సామూహిక వివాహాలు

- మహాగాంవ్‌లో 12 జంటలకు పెళ్లిళ్లు
- వధూవరులకు వస్త్రాలు, మంగళ సూత్రాలు అందించిన ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, బొజ్జు

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, జొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే సక్కు

సిర్పూర్(యు) ఫిబ్రవరి 9 : మహాగాంవ్‌లోని సంత్ శ్రీ సూరోజీ బాబా ఆశ్రమం ఆధ్వర్యంలో శనివారం సామూహిక వివాహాలు వైభవంగా జరిపించారు. యేటా మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ సంత్ సూరోజీ బాబా ఆశ్రమంలో సామూహిక వివాహాలు జరిపించడం ఆనవాయితీగా వస్తున్నది. ఇందులో భాగంగా ఈసారి 12 జంటలకు ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పెళ్లిళ్లు జరిపించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జడ్పీటీసీ అరుణ వధూవరులకు వస్త్రాలతో పాటు మెట్టెలు, మంగళసూత్రాలు అందజేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కూడా వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, సింగిల్ విండో చైర్మన్ కేంద్రె శివాజీ, జిల్లా గ్రాంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్‌రావ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సెడ్మకి సీతారాం, మాజీ సర్పంచు ఆత్రం పద్మబాయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొడసం ధర్మారావ్, నాయకులు ఆత్రం కిషన్ మహారాజ్, కుమ్ర దేవ్‌రావ్ మహారాజ్, ఆత్రం భీంరావ్, సురోజీ బాబా ఆశ్రమ కమిటీ సభ్యులు మెస్రం భూపతి, ఆత్రం రాజేశ్వర్, ఆత్రం ఆనంద్‌రావ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

గంజాయి స్వాధీనం

- ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి

ఆదిలాబాద్ రూరల్, మార్చి 9 : ఆదిలాబాద్ జిల్లాలో శనివారం గంజాయిని పట్టుకున్నట్లు డీఎస్పీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. మావల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నార్నూర్ మండలంలోని చోర్గావ్ గ్రామానికి చెందిన కేవల్‌సింగ్ గంజాయిని పండిస్తున్నాడు. కేవల్‌సింగ్ వద్ద వరుసకు అక్క అయిన శాంతాబాయి, ఆమె స్నేహితుడు వూకే సంజయ్‌లు గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నారన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు రాంనగర్ ప్రాంతంలోని అగ్రికల్చర్ కళాశాల పరిసరాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో శాంతాబాయి, వూకే సంజయ్‌లు అనుమానంగా సంచరిస్తుండగా పట్టుకుని విచారించామని పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి 3.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇంకా.. రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇప్పటికే గంజాయి కేసులో కేవల్ సింగ్ నార్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఉంటున్నాడు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐ చంద్రశేఖర్, రూరల్ సీఐ ఫణిధర్, ఎస్సై విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.



నాడు మార్చిలో..

ఈ యేడాది ఇప్పుడు..

నాడు కళ కళ .. నేడు వెలవెల..

సోన్, మార్చి 9 : నిర్మల్ మండలంలోని చిట్యాల్ గ్రామ సమీపంలో గల స్వర్ణవాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలో నీటి నిల్వలు పడిపోయాయి. గతేడాది ఇదే సమయానికి నిండుకుండలా చెక్‌డ్యాం ఉండి, రైతులు పంటలను పండించుకునేందుకు, పశువులకు నీటి కొరత లేకుండా ఉండేదని గ్రామస్తులు తెలిపారు. అయితే ఈ యేడాది మాత్రం మార్చి మొదటి వారంలోనే చెక్‌డ్యాంలో నీరు రోజురోజుకు తగ్గిపోతున్నదని పేర్కొన్నారు. నీటి పరిమాణం పడిపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే భైంసా-నిర్మల్ ప్రధాన రహదారిపై చిట్యాల్ బ్రిడ్జి కింద నీరు లేక పిల్లర్లు వెలవెలబోయి కనిపిస్తున్నాయి. దీంతో స్వర్ణవాగు చెక్‌డ్యాంపై ఆధారపడ్డ రైతులకు సాగునీరు అందుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు.